# అబ్రాహామువలె పిల్లలు యేసునందు విశ్వాసముంచుతారు

**ప్రార్థన :** "పరలోకమందున్న ప్రియమైన తండ్రీ, పిల్లలలో విశ్వాసాన్ని పెంపొందించడానికి నీ పరిశుద్ధాత్మశక్తి ద్వారా ఈ అధ్యయనాన్ని వాడుకో, ప్రతిదినం యదార్థమైన విశ్వాసంతోనూ, హృదయ పూర్వకమైన భక్తితోనూ ప్రార్థించడానికి వారికి సహాయంచేయి. యేసు నామంలో అడుగుతున్నాం. ఆమెన్"

పిల్లల వయసు మరియు అవసరాలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకోండి.


విశ్వాసంతో కూడిన అబ్రాహాము జీవితంలోని ముఖ్యమైన సంఘటనలను సంక్షిప్తంగా తెలుపండి.

1. **అబ్రాహాము విశ్వాసం ద్వారా ప్రయాణించాడు.** అబ్రాహాము దేవునికి లోబడ్డాడు. అతని మాతృదేశం ఎంతో సంపన్నమైనది కాని ప్రజలు విగ్రహారాధన చేసేవారు. అటువంటి తన దేశాన్ని అతడు వదలివెళ్ళాడు. ఎందుకంటే అతడు దేవున్ని నమ్మాడు. అందువల్లనే తన కుటుంబంతో తనకు తెలియని దూరదేశానికి ప్రయాణమై వెళ్ళాడు. (ఆదికాండము 12)

2. **విశ్వాసంచేత అబ్రాహాము ధారాళంగా ఇచ్చాడు.** తమతమ పశువులకు మంచి మేతస్థలం కావాలని అబ్రాహాము పశువుల కాపరులు మరియు అతని అన్న కుమారుడైన లోతు పశువుల కాపరులు పోట్లాడుకొన్నారు. అబ్రాహాము దేవుని యందు విశ్వాసముంచాడు గనుక మంచి మేతస్థలాన్ని లోతుకే ఇచ్చి గొడవలేకుండా చేశాడు. లోతు స్వార్థంతో అతి మంచి స్థలాన్ని తీసుకొన్నాడు కాని దేవుడు అబ్రాహామును ఆశీర్వదించాడు. (ఆదికాండము 13)

3. **అబ్రాహాము విశ్వాసంతో ధైర్యంగా పోరాడాడు.** విగ్రహారాధనతో నిండిన సంపన్న సొదొమనగరంలో నివసించడానికి లోతు ఇష్టపడ్డాడు. ఐదుగురు చెడ్డరాజులు సొదొమను ముట్టడించారు. ప్రజలను బానిసలుగా చెరపట్టి వారి విలువైన సంపదను దోచుకున్నారు అయితే అబ్రాహాము అతన పశువుల కాపరులతో ఆ ఐదుగురు రాజులను ఓడించి, లోతు కుటుంబాన్ని మరియు ఆ పట్టణపు ప్రజలను కాపాడాడు. అప్పుడు సొదొమరాజు తన ప్రజలను తనకిచ్చి సంపదనంతా ఉంచుకోమని అబ్రాహాముకు చెప్పాడు. కాని అబ్రాహాము ప్రజలను మరియు సంపదను రాజుకు తిరిగి ఇచ్చేశాడు. (ఆది.కా.14వ అధ్యా.).

- నక్షత్రాలన్నింటిని లెక్కించడానికి ఎంత సమయం పడుతుందో పిల్లలనడగండి. తన సంతానం కూడా అంతగా విస్తరిస్తుందని దేవుడు తనకు చేసిన వాగ్దానాన్ని అబ్రాహాము నమ్మడం ఎంతగొప్ప విషయమో వివరించండి.
- ప్రతిదినం వ్యక్తిగతంగానూ, కుటుంబంతోనూ ప్రార్థించాలని పిల్లలకు చెప్పండి.


What Abraham saw

4. **అబ్రాహాము దేవుని వాగ్దానాన్ని విశ్వసించాడు :** దేవుడు అబ్రాహాముతో ఒక శాశ్వత నిబంధన చేశాడు. అతని సంతానం నుండి ఒకరి ద్వారా అన్ని దేశాలను అన్ని జనాంగాలను ఆశీర్వదిస్తావని ఆయన వాగ్దానం చేశాడు. అయితే అతని భార్యయైన శారా మాత్రం పిల్లలను కనలేనంత వృద్ధురాలు. ఒకనాడు దేవుడు అబ్రాహామును ఆకాశంలోని నక్షత్రాల వంక చూడమన్నాడు. అతడెన్ని నక్షత్రాలను చూశాడో అంతగా అతని సంతానాన్ని విస్తరింపజేస్తానని దేవుడతనికి చెప్పాడు. అబ్రాహాము దేవున్ని నమ్మాడు. అబ్రాహాము యొక్క విశ్వాసాన్ని దేవుడు

నీతిగా ఎంచాడు. ఇస్సాకుకు జన్మనివ్వగలిగిన సామర్థ్యం శారాకు ఇవ్వడం ద్వారా దేవుడు తన వాగ్దానాన్ని నేరవేర్చాడు. అబ్రాహాము సంతానమైన యేసు ద్వారా దేవుడు ఈనాడు కూడ ప్రపంచంలోని దేశాలన్నింటిని ఆశీర్వదిస్తున్నాడు. (ఆదికాండము 15, 17 మరియు 21 అధ్యాయాలు)



**ప్రపంచములోని అన్ని దేశములు**

5. **అబ్రాహాము విశ్వాసంతో ప్రార్థించాడు :** ఒకనాడు దేవదూత సొదొమ ప్రజలను వారి దుష్టత్వాన్ని బట్టి నాశనం చేయబోతున్నాని అబ్రాహాముకు చెప్పాడు. సొదొమలో నివసించే లోతును అతని కుటుంబాన్ని కాపాడవల్సిందిగా అబ్రాహాము దేవున్ని వేడుకొన్నాడు. అబ్రాహాము యొక్క విశ్వాసాన్ని బట్టి దేవుడు వారిని కాపాడడానికి దేవదూతలను పంపిచాడు. ఆ తర్వాత ఆయన సొదొమ మీద అగ్నివర్షం కురిపించి దానిని పూర్తిగా నాశనం చేశాడు (ఆదికాండము 18–19)

6. **హృదయాన్ని బద్దలుచేసే దేవుని ఆజ్ఞకు అబ్రాహాము విశ్వాసంతో లోబడ్డాడు :** ఒకనాడు దేవుడు అబ్రాహాము విశ్వాసాన్ని పరీక్షించాలనుకొన్నాడు. కాబట్టి అతనికున్న ఒకేఒక్క కుమారుడైన ఇస్సాకును బలి ఇవ్వమని అబ్రాహాముకు ఆజ్ఞాపించాడు. నిజానికి ఆ కుమారుని ద్వారానే దేవుని వాగ్దానం నెరవేరవల్సి ఉంది. తన కుమారున్ని దేవుడు తిరిగి బ్రతికించగలడని ఎరిగిన అబ్రాహాము అతన్ని అర్పించడానికి సిద్ధపడ్డాడు. హఠాత్తుగా ఇస్సాకుకు బదులుగా బలి అర్పించడానికి దేవుడొక గొఱ్ఱెపిల్లను అబ్రాహాముకు దయచేశాడు. (ఆది.కా. 22 మరియు హెబ్రీ. 11:17–19).

7. **అబ్రాహాము చేసిన మంచి పనులు అతనికి గొప్ప విశ్వాసముందని చూపించాయి :** దేవుడు అబ్రాహామును నీతిమంతునిగా ఎంచాడు. అతడు చేసిన మంచి పనులనుబట్టి గాక అతని విశ్వాసాన్ని బట్టి దేవుడతన్ని ఆశీర్వదించాడు. అబ్రాహాముకున్న విశ్వాసమే మంచి పనులు చేసేలా అతన్ని నడిపించింది. (యాకోబు 2:21–24)


నలుగురు పెద్దపిల్లలను పిలిచి, విశ్వాసాన్ని ప్రదర్శించడానికి నాలుగు వస్తువులను తెమ్మని చెప్పండి. అవి సంపాదించడం కష్టమైతే ఆ నాలుగు వస్తువుల పటాలను గీయమని చెప్పండి.

**ఒక సబ్బు బిళ్ళ**

**ఒక కత్తి**

**ఒక చిన్న సీసా**

**ఒక సిలువ**



**రెండు కర్రముక్కలను సిలువ గుర్తు వచ్చేలా కట్టండి.**

- మొదటి బిడ్డ : సబ్బును పిల్లలందరికీ చూపించి “మనం మన పాపాలను సబ్బుతో కడిగేసుకోవచ్చా?” (పిల్లలు దానికి జవాబివ్వాలి.)
- రెండవ బిడ్డ :అందరికి కత్తిని చూపిస్తూ “డాక్టర్లు మన పాపాన్నికోసి పారెయ్యగలరా?” అని అడిగాలి.

- మూడవ బిడ్డ : సీసాను చూపిస్తూ “మన పాపాన్ని నయం చేసుకోవడానికి మనమేదైనా మందు వేసుకోవచ్చా?” అని అడగాలి.
- నాల్గవ బిడ్డ : సిలువను చూపిస్తూ “మన పాపాన్ని తొలగించగలిగిందేది?” అని అడగాలి?

**వివరణ :** సిలువ మీద చిందించబడిన క్రీస్తు రక్తం మాత్రమే మన పాపాలను శుద్ధిచేస్తుంది. మనం యేసును నమ్మాలి ఆయన మన పాపాలను క్షమించి మనకు నిత్యజీవమివ్వడానికి మరణించి తిరిగి లేచాడు.

అబ్రాహాము కథను **నాటికగా ప్రదర్శించండి.** ఆరాధన యొక్క ముఖ్యనాయకునితో కలిసి నాటిక ప్రదర్శనకు ఏర్పాట్లు చేయండి. పైన పేర్కొనబడిన నాలుగు వస్తువులను గూర్చి కూడా వివరించండి.

- పెద్ద పిల్లలు లేదా పెద్దవారు అబ్రాహాము మరియు దేవుని స్వరం పాత్రలను ధరించాలి.
- చిన్న పిల్లలు శారా మరియు సేవకుల పాత్రలు ధరించాలి.

**దేవుని స్వరం:** “అబ్రాహామా, నీవు నా వాగ్దానాన్ని నమ్మావు గనుక నీ సంతానాన్ని ఆకాశంలోని నక్షత్రాలవలె విస్తరింపజేస్తాను”

**అబ్రాహాము :** ఆకాశం వైపు చూస్తూ “నేను లెక్కించ లేనంత విస్తారంగా నక్షత్రాలున్నాయి. అయినా నేను నిన్ను నమ్ముతాను సర్వశక్తిమంతుడవైన దేవా, నీవేదైనా చేయగల సమర్థుడవు”.

**దేవుని స్వరం :** నీవు నాయందు విశ్వాసముంచావు నన్ను నమ్మావు గనుక నేను నిన్ను నీతిమంతునిగా ఎంచుతున్నాను. నిన్నాశీర్వదిస్తాను మరియు నీ సంతానంలో ఒకరి ద్వారా నేనీ లోకంలోని జనాంగాలన్నింటినీ, అన్ని దేశాలనూ ఆశీర్వదిస్తాను.

**అబ్రాహాము :** కానీ, నాకు పిల్లలులేరు, నా భార్యయైన శారా చాలా వృద్ధురాలు. ఆమె ఇప్పుడు పిల్లలను కనలేదు.

**దేవుని స్వరం :** నా యందు విశ్వాసముంచు, నీ భార్యయైన శారా ఒక కుమారున్ని కంటుంది.

**అబ్రాహాము :** శారా వద్దకువెళ్ళి “నీవొక కుమారున్ని కంటావని దేవుడు వాగ్దానం చేశాడు”


**శారా :** (నవ్వుతుంది) తర్వాత తన సేవకులతో “ఇప్పుడు అబ్రాహాము ఏమన్నాడో విన్నారా? నేనొక కుమారున్ని కంటానట!”

**సేవకులు :** నవ్వుతారు (నమ్మలేనట్టుగా) ఆ తర్వాత “కానీ నీవింత ముసలిదానివయ్యావు కదా! నీకు పిల్లలెలా కలుగుతారు?”
“అసలిలాంటి వాగ్దానం పొందడానికి అబ్రాహాము తన్నుతాను ఏమనుకుంటున్నాడు”
“ఇదొక పెద్ద తమాషా” అని తలా ఒక మాట అంటారు.

**అబ్రాహాము :** అందరినీ ఉద్దేశించి “దేవుడు తన వాగ్దానాన్ని నెరవేర్చాడు.
ఆయనొక గొప్ప అద్భుతం చేశాడు. శారా మా కుమారుడైన ఇస్సాకుకు జన్మనిచ్చింది.
ఇస్సాకు సంతానంలో నుండి ఒకరి ద్వారా అన్ని దేశాలు అన్ని జనాంగాలు ఆశీర్వదించబతాయి. ఆయనే యేసు”
(నాటిక ప్రదర్శనలో సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు తెలుపాలి)

పిల్లలు ఒక అగ్నిపర్వతం యొక్క పటం గీయాలి. చిన్న పిల్లలకు సహాయం చేయమని పెద్ద పిల్లలకు చెప్పండి. వారా పటాలను ఆరాధన సమయంలో పెద్ద వారికి చూపించి ఇలా వివరించాలి.

- అగ్ని పర్వతాలు మండుతున్న లావాను కురిపించి మానవులను నాశనం చేస్తాయి. అలాగే ఆకాశం నుండి కురిసిన అగ్నిగంధకముల వల్ల సొదొమ ప్రజలు నాశనమయ్యారు.
- ఆకాశం నుండి కురిసిన అగ్ని నుండి లోతు కుటుంబం రక్షించబడాలని అబ్రాహాము ఎలా ప్రార్థించాడో మనం కూడా యేసు నెరుగనివారు నిత్యనరకం నుండి తప్పించబడాలని ప్రార్థించాల్సిన అవసరం ఉందని ఈ పటాలు వివరిస్తున్నాయి.



**కవిత :** కీర్తన 34:4,7,8,9 వచనాలను ఒక్కొక్కరు ఒక్కొక్క వచనం చొప్పున నలుగురు పిల్లలు కంఠతా చెప్పాలి.

అబ్రాహామును గూర్చి మరియు అతడు చేసిన ప్రార్థనను గూర్చి పెద్దపిల్లలు ఒక కవిత వ్రాయాలి.

హెబ్రీ 11:1 **కంఠస్థం చేయండి.**

**ప్రార్థన :** ప్రభువా! నీవు మాకిచ్చిన వాగ్దానానికై వందనాలు. నీవు చెప్పినదంతా తప్పక చేస్తావని మేము నమ్ముతున్నాం. అబ్రాహామువంటి విశ్వాసంతో నిన్ను విశ్వసిస్తున్నాం. అతనివలె మేముకూడ ఇతరులకొరకు ప్రార్థించడానికి సహాయం చేయి".

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net